# ఊళ్లో వోట్ల సంబరం....

వూళ్లో వోట్ల సంబరం ముమ్మరంగా వుంది. ఇంచుమించు వూళ్లో గోడలన్నీ తాటికాయంత అక్షరాలతో నిండిపోయాయి. ఆమాటకొస్తే దేశమంతా అలాగేవుంది. అనేకసంవత్సరాల పోరాటం ఫలితంగా భారతీయులు సంపాదించిన వాటిలో యిది వొకటి!

"థూ, థూ, యేం వోట్లో యేం లోకమోగాని, మాయదారి కాలమొచ్చి పడింది. ఒక వలంటీరోళ్లని యెవళ్లో రాడీగాళ్లు మెత్తగా సితగ తన్నారుట. వొకడు సచ్చాడు, ఇద్దరు సావబోతున్నారట." అంటూ కంగారుగా లోపలికి వచ్చాడు పాలపుల్లయ్య.

"ఎవ్రరా ఎక్కడ్రా, ఏమిటిసంగతి??" అన్నాడు రాఘవరావు.

"ఎక్కడేంటి? పక్కూరినుండి పొద్దుమాకి తిరిగొత్తూంటే పులుసులోకి ఎముక లేకుండా తన్నేసేరంట! ఇన్ని పార్టీలోళ్లు నిలబడ్డారు. ఏపార్టీవోళ్లు సేసినా సేసివుంటారు."

"ఇలాంటి వింకా ఎన్ని వింటామో? అప్పుడే అయిందీ?" అంటూ నిట్టూర్చాడు రాఘవరావు.

మిగతా దేశాలకి శాంతి వుపన్యాసాలిచ్చే దేశమిది! కో ఎగ్జిస్టెన్సుమీద ఇతరులకు నీతిబోధించేదేశం! ప్రపంచ శాంతికై మిగతాదేశాల వాళ్లాగా చూసేదేశమిది! ఎన్నికలలో, తమ నిత్య కృత్యాలలో ఇతరుల నర్థంచేసుకుని శాంతంగా వుండటం చేతగాని మనుష్యులు. పొరుగు వాళ్లతో పొత్తుగా వుండటం చేతగాని వాళ్లు. రాఘవరావు మిత్రుడొకడుండేవాడు. వాడింట్లో దేనికో వొకదానికి, నిత్యమూ దెబ్బలాడుతూనే వుండేవాడు, వాడు తన చిటపటలతో ఇంట్లోవాళ్లజీవితం నరకం చేసేసి, వీడిని కన్నందుకు తలిదండ్రులు, వీడితోవొకేచూరుక్రింద వుండ కలసి వచ్చినందుకు ఆత్మీయులూ, ఏడిచేటట్లు చేసేవాడు. కాని ఇల్లుదాటితే వాడంత మంచివాడు లేడు. వూళ్లో అందరికీ తలలో నాలుకలా వుండేవాడు. వాడు గుర్తొచ్చాడు రాఘవరావుకి.

"ఏమిరా, స్వాతంత్ర్యమంటూ వెనుక అన్ని లెక్చర్లు కొట్టావే? చూశావా ఇప్పుడేమవుతోందో? వొకళ్ల గొంతుకలొకళ్లు కోసుకుంటున్నారు." అంటూ వచ్చారు పార్వతీశం.

"దానికీ దీనికీ సంబంధమేమిటి? ఎవరో రాతి యుగపు మనుష్యులేదో చేశారని స్వాతంత్ర్యాన్ని హేళన చేస్తారెందుకు? మన తన్నుకోడాలు మనం పడతాము. పైవాడెవడిచేతో తన్నించుగోవడం దేనికి? మీరుకూడా అలాగంటే ఎలా నాన్నగారూ?"

"అబ్బాయిగారు, మీ రేంటయినా అనండి. సాతంత్ర్యమొచ్చాక సచ్చిపోతున్నామంటే నమ్మండి. సదువుకున్నోడికి నౌకరిలేదు. ఆకలేసినోడికి అన్నంలేదు. ఇదేటిమాయదారిరోజులో కాని నాసామీ, సివరికి వొకనుక్కడు - ఏదీ - అదే ఏసు

ఎం. ఎస్. ప్రకాశరావు

గుందామంటే యీల్లేదాయె." అన్నాడు పుల్లయ్య. ఈవిధంగా చదువురాని పుల్లయ్యేకాదు, చదువు వచ్చిన చాలమందే అన్నారు. స్వాతంత్ర్యంకోసం తనూ కలలు గన్నాడు రాఘవరావు. వట్టి కలలుగంటూ కూర్చోలేదతను. అది సంపాదించడానికతనూ పోరాడాడు. అస్వాతంత్ర్యజాతులకి ప్రపంచ మేమాత్రం గౌరవమిస్తుందో అతను కళ్లారా చూశాడు, అనుభవించాడు.


రెండవ ప్రపంచయుద్ధం తీవ్రంగా వున్న రోజులు. రాఘవరావు వాణిజ్య నౌకాదళంలో పెట్టిఆఫీసరుశ్రేణిలో వుండేవాడు. అతను పనిచేసే నౌకలో పెద్ద ఆఫీసరులంతా పాశ్చాత్యులే. ఆతెల్లదొరలకీ నల్లదొరలంటే చాలా అసహ్యం. రాఘవరావు కొంత గౌరవశ్రేణిలోనివాడు కనుక, అతనికి కొంత గౌరవమివ్వకతప్పేది కాదు. కాని నౌకల్లోని రేటింగ్సు జీవితం దుర్భరంగా వుండేది. భారతీయ రేటింగ్సందరినీ నోటికి యిష్టం వచ్చినట్లు పిలిచేవారు. వాళ్లతి ప్రీతితో తరుమా వాడేవి 'నల్లకుక్క', 'బ్లడీ స్వైన్.' ఆ రేటింగ్సు ఆఫీసరులుండే డెక్ మీద నడవటానికి వీలు లేదు. పొరబాటున కాని, పనిమీదకాని వీళ్లా తెల్లదొరలుండే డెక్ మీదకి వెడితే, చేతులు రెండూ పైకెత్తి పరిగెత్తాల్సిందేకాని నడవటానికి వీలులేదు. ఇవన్నీ డిసిప్లిన్ కోసం చేసేవారు. అలాచేయని పక్షంలో వాళ్లంతా నడిసముద్రంలో ఎక్కడ తిరగబడతారోనని తెల్లవాళ్ల భయంట. తనకి నచ్చినా నచ్చకపోయినా చట్టబద్ధంగా నడిచే స్వభావం రాఘవరావుది. అందుచేత ఈవిధాన మతన్నంత బాధించలేదు. కాని బానిసదేశస్థులని చెప్పి వొక మహా దేశానికి చెందిన మనుష్యులను న్యూన భావంతో చూడటం రాఘవరావుని చాలా బాధించింది. తను విద్యావంతుడు కాబట్టి, అధమం అస్పృశ్యుడిగానైనా చూసేవారు. తెల్లవాళ్ల మెస్‌లోకి భారతీయులని రానిచ్చేవారుకారు. ఒకవేళ మొహమాటానికి రానిచ్చినా వాళ్ల టేబుల్ ఛాయలకి రానిచ్చేవారు కారు. కాని ఆ రేటింగ్సుని పశుపందుల్లాగే చూసేవారు. రాఘవరావు నౌక కేప్టెన్ చండశాసనుడు. అతనికున్న భారతీయద్వేష మింకెవరికీ వుండదు. గాంధీ, నెహ్రూని అందరినీ నోటికివచ్చిన భాషలో విమర్శించేవాడు. వాళ్లు వట్టి పనిలేనివారుట. ఇంగ్లండు వెళ్లి వారి నాగరికత,


పండిత డి. గోపాలాచార్యులవారి

అరుణ

గర్భాశయ రోగనివారిణి

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు-17.



హరిణవనంలో బుద్ధుడు ధర్మబోధ చేసిన స్థలంలో కట్టబడిన ధర్మేక్ష స్తూపము (సారనాథ్)

—ఫొటో: సి. సీతారాం.

# ★ ఊళ్లో వోట్లసంబరం ★

వదవడి, అన్నీ నేర్పుకునివచ్చికూడా అనాగరికవ్యక్తుల్లాగ ప్రవర్తిస్తున్నారుట! ఈజాతే యిటువంటిది! వాళ్లనుద్ధరించడం మాదేవుడి తరంకూడా కాదుట!! వాడు క్రిందివాళ్లని ఎప్పుడూ 'నల్లకుక్క' అనే పిలిచేవాడు. ఇవన్నీ కని, విని, రాఘవరావు అతిశాంతంగానే వుండేవాడు. అతనికి కోపంరావడ మెవ్వరూ చూడలేదు.


ఒకనాడు అరేబియా సముద్రంలో వెడుతూంటే, గంభీరమైన సముద్రంలో అల్లకల్లోలం బయలుదేరింది. పెనుగాలి కుంభవృష్టిలా వాన, చలి. ఓడపై వాళ్లనోరూ, వాళ్లు ఉప్పునీటితో నిండిపోయాయి. తుఫాను ప్రతిబింబం ప్రతివాడి ముఖంలోనూ తాండవించింది. ప్రతిదానికి ప్రతివాడు చిటపటలాడుతున్నాడా రోజు. పగలల్లా వంట్లో బాగులేక రాఘవరావు తనగదిలోనే ... సాయంత్రానికి అలా డెక్‌పైకి వచ్చాడు. అక్కడి దృశ్యం అసలే జీరో లెవెల్‌లో వున్న అతనిస్పిరిట్సు నింకా క్రుంగతీసింది. కేప్టెన్ ఎవరినో "యూ బ్లాక్ స్వైన్" అంటూ తిడుతున్నాడు. అవతలివాడు దెబ్బతిన్న పందిలాగ గురగురలాడుతున్నాడు.

"నామాటకి సమాధానం చెబుతావ్? ఎన్నిగుండెలున్నాయి? బానిసలా పడివుండక అభిమానం కూడానా" అంటూ నోటికివచ్చినదల్లా అన్నాడు. రాఘవరావుకిది భరింపరానిదయింది. వెనుక ఇలాంటి దృశ్యాలు చాలానే చూశాడు. కాని వచ్చిన కోపాన్ని దిగమ్రింగగలిగేవాడు. కాని ఆనాటి వాతావరణం బీభత్సంగా ఉండడంవల్ల నరాలన్నీ పట్టుతప్పివున్నాయి. అక్కడ రంగంలోకి వురక్కుండా వుండలేకపోయాడు.

"షాప్, నాకిమీ రెందుకు విరుచుకు పడతావు? మాదురదృష్టంవల్ల మా... మీరు పరిపాలించేరోజులు వ... మాదేశ దాస్యాన్ని మాకు పూరిఖే ఆ... గుర్తు చేయనవసరం లేదనుకు..." అన్నాడు.

"యూ—" అంటూ ఘుర్రున ... తిరిగాడు కేప్టెన్. రాఘవరావు ... గానే తిట్టు అతని నాలికమీదే ... పోయింది. రాఘవరావు తనకు ... ధానం చెబుతాడనికాని, తనకి జో... విషయాలలో కలుగజేసుకుంటాడ... అతను కలలోగూడా అనుకోలేదు. "... యూ?" అనేసి వూరుకున్నాడు. ... వొక్క యూ లోనూ వాళ్లమీద ... అక్కసం, ఏహ్యం, ద్వేషం, అ... ప్రమాణాల్లో వ్యక్తంచేశాడు. ... 'ఇక్కడనీ ప్రమేయ మేమిట' ... ముఖం పెట్టాడు.

'కోపిష్టి' అనే పదానికి ... బహువిధాల సెలవిచ్చారు పెద్దలు. ... పుప్పులాగా చిటపటలాడిపోయి...



బుద్ధుడు తన మొదటి అయిదుగురు శిష్యులను కలుసుకున్న స్థలంలో కట్టబడిన చౌఖండిస్తూపము (సారనాథ్)
—ఫోటో: సి. సీతారాం.

పటిల్లో చల్లబడిపోయేవాడు కోపిష్ఠిఅన్నారు కొందరు. కాని చాలామం దేమన్నారంటే కోపిష్ఠి అంటే నిత్యాగ్నిహోత్రుడు; కొరకంచులా ఫూరిఖే మండేవాడని. కాని కొద్దిమంది తెలివయినవాళ్లు, కోపిష్ఠి అంటే అతిశాంతుడవయిన మనిషి అన్నారు! దానికి వాళ్ల సమర్థన ఏమిటంటే, కోపమనేటువంటిది మానవస్వభావం. అదిలేనివాడెవడూ వుండడు. కానయితే కొంతమంది తమ యీకోపాన్ని అణచిపెట్టివుంచి ఎప్పుడూ శాంతంగా వుండగలరు. వాళ్లు జితకోపులు కాని శాంతులు కారట. వీళ్లకి సాధారణంగా కోపంరాదుట, కాని వచ్చిందంటే ఇంతకాలంనుండి అణిగివున్నదంతా వొక్కసారి పైకివచ్చి, అగ్నిపర్వతంలా పేలిపోతారుట. ఉదాహరణ మన పూర్వులయిన ఋషిపుంగవులుట. ఈ ఆఖరి తెగకి చెందినవాడు రాఘవరావు.

కెప్టెన్ ముఖంలో ఇన్ని భావాలు చూసేసరికి రాఘవరావుకి చెప్పలేనంత కోపం వచ్చింది. శరీరమంతా ఎలక్ట్రిక్ షాక్ తిన్నట్లయింది. రక్తపుపోటు హెచ్చయింది. ముఖం ఎర్రబడింది. మనిషి ఇటూ అటూ వూగిపోయాడు. గుండె నోట్లోకి వచ్చినంత పనయి మాట తడబడింది.

"అవును, నేనే" అని గావుకేక పెట్టాడు.

"ఈ వాళ మీఅందరికీ ఏమొచ్చింది, యిలా గాండ్రిస్తున్నారు? తుఫానుగా వుందని విస్కీ వొకపెగ్గు తగిలించావేమిటి రావ్? అలవాటులేని పనులు చెయ్యకు."

"విస్కీ లేదు, గిస్కీ లేదు. వీళ్లు మనుష్యులనుకున్నావా పశువులనుకున్నావా? వీళ్లకీదేశం, మతం, జాతి వున్న విషయం విస్మరించి నోటికి వచ్చినట్లు కూస్తే అభిమానమున్నవాడెవడూ సహించడు."

"ఓహోహో, ఏం గొప్పదేశం! ఏం జాతి!! ఏం మతం??? రాతియుగంలో మృగప్రాయుల్లావున్న మీకు నాగరికత నేర్పి వుద్ధరించిన మాకు కృతజ్ఞులుగా పడివుండక ఎందుకట్లా అరుస్తావు?"

"హియర్, హియర్. మహానాగరికులమనుకునే దేశాలు కళ్లయినా విప్పని రోజుల్లోనే మొహంజదారో, హరప్పాలు నిర్మించినజాతికి నాగరికత మీరు నేర్పారేం! నీలాంటి వాళ్లింకోపదిమంది బయలుదేరితే, మాప్రజలు తమ హైన్యతని గుర్తించి, ప్రయత్నించి, మిమ్మల్ని దేశంలోంచి తరిమేస్తారు. ఆరిపోయినవాళ్ల అగ్నిహోత్రానికి ఎగసందోసిన మీ బోంట్లు మాకు నిజంగా మహోపకారులు."

ఇంక నిలదొక్కుకోలేకపోయాడు కెప్టెన్. అంతకంటె మ్రింగగల వోపిక అతనిలో లేదు. దీనితో తోకత్రొక్కిన తాచులాగా లేచాడు. "నోరుముయ్యి, బ్రూట్" అంటూ పిస్తోలు బయటికి తీశాడు. నల్లగా మెరుస్తూన్న దానిని చూసేసరికి, రాఘవరావులోని లావాఅంతా చల్లబడిపోయి, అగ్నిపర్వతం మంటలు గ్రక్కడం మానేసి, తిరిగి వాస్తవప్రపంచంలోపడ్డాడు. మిగిలినపదిహేను నిమిషాలు అతనెక్కడున్నాడో అతనికే తెలియదు. ఇప్పుడు కెప్టెన్ చేతిలో పిస్తోలుంది. కోపంవస్తే

# ★ ఊళ్లో పోట్లసంబరం ★

అదికొల్పడానికి వెనుతీయడు. వెనుకవొకటి రెండుసార్లు నీగ్రోవాళ్లని పేల్చేశాడు తనకి సమాధానం చెప్పారని. వాటిని సమర్థించుకుని శిక్షలేకుండా తప్పించుకున్నాడు. ఇప్పుడు తనవిషయంలోనూ అంతే. మహా అయితే అతని సముద్రయానపు సర్టిఫికెట్ వొకఏడాదివరకూ పీకి పారేస్తారు. తరువాత మామూలుపాలే. తననిమాత్రమా సముద్రగర్భంలో, షార్కులకి మేతగా పడేస్తారు. ఇదంతా యిన్నిమాటలలో ఆలోచించలేదతను. అరసెకండులో ప్రమాదపరిస్థితి గుర్తించాడు. అక్కడే పడివున్న ఇనుపగొట్టంతీసిగుని, కేప్టెన్‌పై హఠాత్తుగా వురికి, పిస్తోలున్న చేతిపై బలంగా కొట్టాడు.

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము ఇచ్చుటలో సాటిలేనిది. విరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము ఇచ్చును. రు. 2-8-0.
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారు రోడ్డు, మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్.
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లుకావాలి

నపుంసక తైలం
అంగనరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48ఏండ్లుప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ. 10/-లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-(దక్కన్)

అబలసుధ
స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడికల్ హౌస్
లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.)

ఆపిస్తోలుకాస్తా క్రిందికి జారడంతో దాన్ని సముద్రంలోకి తన్నేశాడు. కెప్టెన్ చేయి విరిగి కుయ్యిలిడటం మొదలుపెట్టాడు.

మొదట కెప్టెన్‌పై వురికేటప్పుడు, ఆ పిస్తోలు నెలాగైనా లాగేసి తనప్రాణం రక్షించుగోవాలనే అనుకున్నాడు రాఘవరావు. కాని ఒక మానసిక తత్వవేత్త అన్నట్టు మనిషిలో వొకజంతు వుంటుంది. అది మామూలు పరిస్థితులలో అయితే వున్నట్టే వుండదు. కాని కామక్రోధాది అరిషడ్వర్గాలు మనిషిని వశంచేసుగున్నపుడీ జంతువు మేల్కొంటుంది. అప్పుడు మనిషి కేవలం జంతువులా ప్రవర్తిస్తాడుట. అసలు శ్రీమహావిష్ణువు, నరసింహావతారమెత్తి, హిరణ్యకశిపుడిని వూరికే జడిపించాలనే అనుకున్నాడుట. కానయితే అతన్నిపట్టుగున్నాక, అతనిరక్తం కొంత కళ్లపడ్డాక, తననితనేమరిచిపోయాడుట. ఆనరుడిలోనిసింహం కాస్తా మేలుకొందిట. తత్ఫలితమే పదినిమిషాలలో ఆ రాక్షసుడి పేగులు చేతుల్లోకి తీసిగుని, మెడలో దండ వేసుగున్నాడుట. ఆయన్ని శాంతింపజేయడానికి హారతులు, ఇత్యాదులిచ్చి తరువాత అక్కడివాళ్లు అవస్థపడ్డారుట. అరిషడ్వర్గాలకి లోనయితే దేవుడయిన తనే ఇంత వోఘాయిత్యం చేస్తే, సామాన్యులు మీపనేమవుతుందో చూసుకోండని భక్తకోటికి ప్రత్యక్షంగా నిరూపించడానికి భగవంతుడు వేసినయెత్తని తరువాత విష్ణుభక్తులు వ్యాఖ్యానించారు. అవన్నీ ప్రస్తుత మనవసరం.

రాఘవరావుకి కెప్టెన్‌కుయ్యిలు వినబడటంతో, వాడు తనజాతికి, తనప్రజలకి తన నాయకులకి చేసిన అవమానం, వాళ్లన్నమాటలు అన్నీ కళ్లకి కట్టినట్లయింది. తిరిగి కోపం కట్టలుతెగి ప్రవహించింది. ఆయినుపగొట్టంతో కేప్టెన్ పై చాకిరేవు పెట్టాడు. 'హెల్ప్, హెల్ప్' అంటూ ఎస్. వో. యస్, లు పంపాడు కేప్టెన్. మిగతవాళ్లువచ్చి రాఘవరావుని పట్టుగున్నారు. వాగ్వాదం యీప్రమాణంలో జరుగుతుందని వాళ్లు వూహించుగోలేదు.

కొద్ది రోజులకి వోడ మారీషియస్ దీవులు జేరుకుంది. అక్కడతన్ని దింపి, అరెస్టుచేసి విచారణకి ఇండియాపంపించేశారు. ఓడ కేప్టెన్‌పై తిరుగుబాటు చేయడం మహా నేరం. ఆత్మరక్షణకి కేప్టెన్‌పై తాను చెయిజేసుకున్నట్లు చెప్పాడు రాఘవరావు. అతనతి నెమ్మదస్తుడని కంపెనీలో పేరు. అటువంటివాడి నింతపని చేయించిన బలవత్తర కారణమేమిటని శోధించారు. ఆకారణం కూడా తెలిసింది. కాని ఆత్మరక్షణ కయినట్లయితే పిస్తోలు

"అదుగో! అటుచూడు! ఆ పక్కన ఉన్నాడే ఒక బట్టతలమీద చెయ్యివేసి తడుముకుంటున్నాడు. ఆయనే 'ఫలాని' నటీమణి భర్త!"

"అలాగా?. పెళ్లిగాక ముందు ఆయన ఏంచేస్తూఉండేవాడు?"

సముద్రంలో పడగానే ఆగక, అవతలి మనిషిని ప్రాణం పోయినంత పనయేదాకా బాదటంవల్ల అతడు నేరస్థుడు. పదివేలు జుర్మానావేసి, వుద్యోగంలోంచి తీసేశారు.

ఇదయాక అతనికి పాశ్చాత్యుడన్నప్రతివాడిపైన పగపుట్టింది. తనగ్రామంపోయి అక్కడ కనిపించిన తెల్లదొరతలకాయ తీసేయాలనే నిశ్చయంతో ఇంటిదారి పట్టాడు. అప్పుడే క్విట్ ఇండియావుద్యమం ప్రారంభమయింది. నాయకులైనవాళ్లంతా జైళ్లల్లో దూరారు. దేశమంతా అల్లకల్లోలంగావుంది. ఏమూలో వోమూల కాల్పులు జరగని రోజు లేదు. అనామకులయిన అమాయకుల హత్యాకాండ జరుగని దినంలేదు. అటువంటిసమయంలో బ్రిటిష్‌జాతిపైవుండే పగతో ఇల్లుజేరాడు రాఘవరావు. కాని తీరాయింటికి జేరేసరికి, కిటకిటలాడే జైళ్లలో వాళ్లు హూనమయిపోయి, లోపలివేడంతా చప్పబడిపోయిందతనికి. ఎవడో ఆంగ్లేయుడొకడు తనకి అవమానంచేశాడని, అమాయకులైన యితరుల తలలుతీసేయడం రాక్షసమనుకున్నాడు. దీనికై వలంటీర్లనుపోగుచేద్దామనుకున్న వుద్దేశం విరమించుగున్నాడు. కాని దేశమంతా గగ్గోలెత్తిపోతూంటే తనగ్రామం చైతన్యరహితంగా వుండటమతనికి నచ్చలేదు. అక్కడక్కడ వొకళ్లిద్దరు యువకులు నోరువిప్పినా, వాళ్లని పోలీసులు లాక్కుపోయి, రెండు తగిలించి వదిలేసేవారు. ఏదకూడ సమమైన వొక పద్ధతిలో జరగలేదు.

"ఏమిటో యీవుద్యమాలూ, పాడూను. ఇంతకాలం మనకేలోపం వచ్చింది? తిండిగుడ్డదొరుకుతోంది. తిని కూర్చోలేక ఎందుకురా యీ గొడవల్లో తలదూర్చడం?" అన్నారు పార్వతీశంగారు, కొడుకు చేసే ప్రయత్నాలుచూసి. ఆయనకి స్వదేశాభిమానం లేకకాదు. అల్లరులంటే భయం.

"తిండిగుడ్డలు మానవులజీవితాలకి ముఖ్యావసరాలుకావచ్చు. కాని అవే జీవితంకాదు. ఇక్కడ కూర్చున్న మీకు తెలియడంలేదు. ఇంత బ్రహ్మాండమయిన దేశానికి చెందిన

మనం, శతాబ్దాల చరిత్ర కలిగినమనం, మిగతా దేశాలలో వట్టి అనాగరికులము; ఎందుకూ పనికిరాని బానిసలము. స్వాతంత్ర్యంవల్ల మిగిలినవేలావున్నా మనవాళ్లూ నలుగురిలోనూ తలెత్తుకుని బ్రతకగల్రు, ఇంటి దగ్గర కూడూ, గుడ్డా వున్నా లేకపోయినా”

ఆవిధంగా ఆ గ్రామంలో చైతన్యం వచ్చింది. రాఘవరావుకి కొరడాదెబ్బలు బహూకరించారు ప్రభుత్వంవారు. తరువాత తనుజైళ్లలో ఆతిథ్యమిచ్చారు. ఎన్ని చేసినా దేశంలో వెలిగినదీప మారలేదు. తరువాత ప్రపంచపరిస్థితులూ అనుకూలించాయి. స్వాతంత్ర్యం వచ్చింది. దీనిని సంపాదించడానికి పడిన కష్టాలు, చేసిన త్యాగాల నప్పుడే మరచిపోయారు చాలమంది. బహుశః క్రియాసిద్ధికై చేసిన పోరాటంలో చూపించిన వుత్సాహం, అది వచ్చాక చప్పబడిపోతుందేమో. మిగతా విషయా లెలావున్నా మన దేశానికి, మిగతాదేశాలలో చాలా గౌరవం కలిగింది. వెనుక ఎంత నీచంగా చూసేవారో భారతీయులను యిప్పుడంత గౌరవంగా చూస్తున్నారు. వీళ్ళ నెలాగైనా వుచ్చేసి తమవైపుకి త్రిప్పుగోవాలని వాళ్ళబాధ. తను పోరాడింది కూడా అందుకే. అదే అతనికి చాలా సంతుష్టి నిచ్చింది.

“ఏమిట్రోయ్, ఆలోచిస్తున్నావు?” అంటూ జగన్నాథం వచ్చాడు.

“ఏముంది ప్రస్తుత రాజకీయాలు.”

“పోదూ యీ రాజకీయాలు తలనొప్పి పుట్టిస్తున్నాయి! అయినా వొరేయ్, నువ్వెందుకు నించున్నావు కావు? ఈ ప్రాంతాలలో నిన్నుమించిన అర్హుడెవ డున్నాడు నిజానికి?”

“థేంక్సు ఆమాత్రం మాటన్నావంతే చాలు. కాని అశక్తుడిని. బయటవుండి ప్రభుత్వాన్ని, వాళ్ళచర్యలను విమర్శించగల్ను గాని, తీరా లోపలికి తలదూర్చాక, ఏమేమి చేయాల్సి వస్తుందో నాకే తెలియదు. అయినా ఎందుకొచ్చిన బెడదలెద్దూ?”

“అది నిజంగానే బెడదే. రేపు ఎన్నికలలో నేనుమాత్రం పోయి వోటువేసేది లేదు.”

“అదేం ఖర్మం?”

“ఖర్మకాదు. ఎవరు నెగ్గినా మన మధ్యతరగతివాళ్ళ కొకటే. పైవాళ్ళకి మనం బీదలం, క్రిందవాళ్ళకి మనం ధనికులం. వాళ్ళకి వీళ్ళకి కాకుండా వున్నాం. నిజంగా సంఘంలో మన బలగమే ఎక్కువున్నా, స్తోమతులేనివాళ్ళం కనుక అటు ప్రభుత్వానికి పన్నులిచ్చుకుంటూ, ఇటు క్రిందవాళ్ళచే దోపిడి చేయించుకుంటూ నుక్కిన పేలల్లా వున్నాము. ఈ వోట్లవల్ల మనకి చివర మిగిలేది పోలింగుబూత్ ముందు గంటలతరబడి ఎండలో నిలబడటం వొక్కటే.”

“చాలా లెక్చరే కొట్టావు. వోటువేయడం దేశానికి మనయొక్క కనిష్ఠ కర్తవ్యం. నీవు మానేయడంవల్ల నెగ్గకూడనివ్యక్తి నెగ్గాడనుకో. తిరిగి అయిదేళ్ళదాకా వాడు మన పాలిట వైట్ ఎలిఫెంటయి కూర్చుంటాడు. వాడిని భరించలేక చస్తాం.”

“వెనుకెవడో అజీర్ణమాత్రలవాడు నాలాగే అన్నాడుట ‘వోట్లరోజులలో అజీర్ణంచేసి కడుపునొప్పి వచ్చి వోటువెయ్యలేకపోతే, వో అనర్హుడు నెగ్గితే—’అంటూ లెక్చరు దంచి, అటువంటి ప్రమాదం రాకుండా నా మాత్రలు వేసిగోండన్నాడుట.” ★


# అదంతా దగ్గుతో ప్రారంభ మైనది...

మొదట తండ్రి దగ్గుతో యింటికి వచ్చారు... తరువాత తల్లికి అంటుకుంది. త్వరలోనే పిల్లలు గూడా దగ్గుట ప్రారంభించారు....దగ్గు....దగ్గు యీ విధంగా మీ కుటుంబములో సంభవించకుండా చూడండి. పెర్టుసిన్ టెష్నర్ అరవై సంవత్సరముల పైనుంచి అన్ని విధములయిన దగ్గులకు, కోరింత దగ్గుతోసహా, త్వరితముగాను, క్షేమముగాను స్వస్థత చేకూర్చు నివారిణి అని రుజువైనది.

కొనుడు
పెర్టుసిన్
“టెష్నర్”



అందరు కెమిస్టుల వద్దను లభించును

ఇండియాలో తయారుచేయువారు
ఇన్ఫా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 1041, బొంబాయి-1
దిగువ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము
ఎటెఫా లిమిటెడ్, షాన్ లీచ్టెన్‌స్టెయిన్
స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెర్రిటరీ

ILY-10 TEL